క్లుప్తంగా

వికలాంగుల సంక్షేమానికి కృషి


మామిడిపల్లి నాగభూషణం

భీమడోలు: వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా పాతూరుకు చెందిన మామిడిపల్లి నాగభూషణం నియమితులయ్యారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య సుబ్బయ్య జిల్లా అధ్యక్షుడిగా ఎం.నాగభూషణంను నియమిస్తూ సోమవారం పత్రాలు అందించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితిలో నాగభూషణంకు జిల్లా స్థాయి పదవి దక్కడంపై పలువురు అభినందించారు. వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం లబ్ధిదారులకు అందేలా తన వంతు కృషి చేస్తానని నాగభూషణం అన్నారు.

నాగన్నగూడెంలో ఉచిత వైద్య శిబిరం


వైద్య శిబిరంలో ఆరోగ్య వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

దెందులూరు: పెదవేగి మండలం నాగన్నగూడెంలో జ్యోతి రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేతని చర్చి ఆవరణలో పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు పాస్టర్ జ్యోతి రాజు తెలిపారు. డెంగీ, బీపీ, సుగర్, థైరాయిడ్, విష జ్వరాలు, కీళ్లవాతలు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలందించామన్నారు. అన్ని రకాల రక్త పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు అందించినట్టు తెలిపారు.

సింహాచలం మృతికి సంతాపం


సింహాచలం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : మంచి మనస్సున్న వ్యక్తి మీసాల సింహాచలం లేని లోటు తీరనిదని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం విజయరాయికి చెందిన సింహాచలం (58) అనారోగ్యంతో సోమవారం మరణించగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఉపసర్పంచ్ లేగల శివ, మాజీ సర్పంచ్ పీబీ శ్రీనివాసకృష్ణ, స్థానిక నాయకులు మంతెన కిషోర్ పాల్గొన్నారు.

బాధితులను కాపాడిన వారికి ప్రోత్సాహకం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను కాపాడిన వారిని ప్రోత్సహిస్తూ రూ.5 వేల నగదు బహుమతి, ఆపద్బాంధవుడిగా గుర్తించి ప్రభుత్వం సేవా పత్రం అందిస్తుందని మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ కేవీఎస్ ప్రసాద్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉప రవాణా కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆధ్వర్యంలో రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఏటా జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం 30 ఏళ్లలోపు వయసు వారే మరణిస్తున్నట్టు చెప్పారు. మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ జి.నాగమురళి మాట్లాడుతూ 18 ఏళ్ల వయసు నిండిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ అజ్మీరా బద్దు, జి.స్వామి, రోడ్డు భద్రత వైద్యురాలు జి.మౌనిక, ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

ప్రేమ, మానవత్వం కలిగి ఉండాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జంతువుల పట్ల ప్రేమ, మానవత్వం కలిగి ఉండాలని ఏలూరు జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు జి.నెహ్రూబాబు సూచించారు. సోమవారం జంతు సంక్షేమ పక్షోత్సవ సంబరాల్లో భాగంగా స్థానిక పశుసంవర్ధక శాఖ ఏలూరు డివిజన్, ఏలూరు ప్రాంతీయ పశు వైద్యశాల వద్ద ఉన్న సెయింట్ మైఖేల్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జంతు సంక్షేమ ప్రతినిధి మురళీకృష్ణ పాల్గొని జంతు ప్రేమ గురించి విద్యార్థులకు వివరించారు. పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు టి.గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు జంతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జంతువుల గురించిన వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ జేసిస్టా, సిస్టర్ పద్మ, డాక్టర్లు సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం జగనన్న లక్ష్యం

- అక్క,చెల్లెమ్మలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే 'వైఎస్సార్ ఆసరా'
- ఆసరా నగదు జమ సమావేశంలో ఎమ్మెల్యే వాసుబాబు



నిడమర్రు: మండలపర్రు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు


నిడమర్రు: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా సభ్యులు, చిత్రంలో ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: సామాజికంగా, ఆర్థికంగా మహిళా సాధికారత సాధించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మండలపర్రు గ్రామంలో టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు స్థల ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా నాలుగోవిడత నగదు జమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు చేసిన ప్రజా సంకల్పయాత్రలో గత ప్రభుత్వం రుణమాఫీ హామీతో అధికారం చేపట్టి డ్వాక్రా గ్రూపులను ఎలా మోసం చేసిందో మహిళలు గగ్గోలు పెట్టేవారన్నారు. దీంతో నవరత్నాల్లో భాగంగా వైఎస్సార్ ఆసరా పథకం అమలు చేసి నాలుగు విడతల్లో బ్యాంకు రుణాలు ప్రభుత్వమే చెల్లించదన్నారు. నాలుగో విడతలో ఆసరా పథకంలో రాష్ట్రంలోని 78.94లక్షలమంది మహిళలకు రూ6,395 కోట్లు ప్రభుత్వం జమ చేసిందన్నారు. 2019 ఏప్రిల్ 11నాటికి ఉన్న బ్యాంక్ రుణాలను నాలుగు విడతల్లో చెల్లింస్తామని హామీ ఇచ్చి అమలు చేసి మహిళలకు అండగా ఉన్నారన్నారు.

మహిళా పక్షపాతిగా పాలన

ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిననాటి నుంచి మహిళల పక్షపాతిగా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసేబాబు అన్నారు. గర్భిణుల నుంచి వృద్ధులవరకూ అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు, ఆరేళ్లలోపు పిల్లలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెనతోపాటు మధ్యవయస్సు మహిళలకు చేయూత ద్వారా ఏటా రూ.18,750 ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళకు కాపు నేస్తం ద్వారా రూ.15వేలు, వైఎస్సార్ పింఛను కానుక కింద ప్రతి నెలా 1వ తేదీనే రూ.3వేలు నగదును నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ విశ్వసనీయత చాటుకున్న సీఎంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని డ్వాక్రా మహిళలను ఆయన కోరారు. అనంతరం మండలంలోని 1001 గ్రూపులకు రూ.9.02కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేసారు. ముందుగా భారీగా హాజరైన డ్వాక్రా సభ్యులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెజ్జు వెంకటేశ్వరరావు, సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంత లక్ష్మి, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషుబాబు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, సచివాలయ మండల కన్వీనర్ నౌడు అచ్యుత రామారావు, సర్పంచ్‌లు దెందుకూరి బంగారమ్మ త్రిమూర్తిరాజు, పొట్నూరి ఉమా, దాసే ఝాన్సీ, వైస్ ఎంపీపీలు బండి రమణవిస్సాకు, సమయం రాఘవులు, ఎంపీటీసీ ముదునూరు త్రివేణి తదితరులున్నారు.


దెందులూరు: కొవ్వలిలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు, నేతలు

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

దెందులూరు: వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భద్రత లభించిందని దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అన్నారు. సోమవారం కొవ్వలి సర్పంచ్ ఇంటేటి మధులత గంగాధర్ అధ్యక్షతన డ్వాక్రా మహిళలు, పార్టీ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా వైఎస్సార్ ఆసరా నిధుల జమతో తమకెంతో ఊరట కలిగించిందని డ్వాక్రా మహిళలు పేర్కొన్నారు. మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, నాయకులు, డ్వాక్రా మహిళలు ఉన్నారు.

అమరవీరుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛా జీవనం


విజయరాయి ఉన్నత పాఠశాలలో మాజీ సైనికులను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

పెదవేగి : ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా దేశ ప్రజలు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారని విజయరాయి సర్పంచ్ గొట్టాపు కృష్ణవేణి అన్నారు. పెదవేగి మండలం విజయరాయి ఉన్నత పాఠశాల్లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయరాయికి చెందిన మాజీ సైనికుడు బొమ్మగాని వెంకటేశ్వరరావు, బోయపాటి పూర్ణచంద్రరావు, విజయరాయిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ తెనాలి విశ్వం, రిటైర్డ్ ఉపాధ్యాయుడు మంతెన బాలకృష్ణ, హైస్కూల్‌తో సహా ఎన్నో భూదానాలు చేసిన విజయరాయి అయ్యగార్ల కుటుంబానికి చెందిన మాజీ సర్పంచ్ పి.బి శ్రీనివాస కృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శివరామకృష్ణ మాట్లాడుతూ మహనీయులను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థులు బాగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ గొట్టాపు కృష్ణవేణి, ఉప సర్పంచ్ లేగల శివరామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ న్యాయవాది భైగానీ రంగారావు, మాజీ సర్పంచ్ పీబి శ్రీనివాసకృష్ణ, నాయకులు మంతెన కిషోర్, శ్రీనివాసరెడ్డి జగిలింకి కృష్ణ, సైదం సత్యనారాయణ, అప్పలనాయుడు, దుక్కిపాటి విజయ్ కుమార్, వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు నరా రాంబాబు, స్కూలు హెచ్ఎం వెంకటరమణ పాల్గొన్నారు.

కోడి వ్యర్థాలను తరలిస్తున్న వాహనం స్వాధీనం

భీమడోలు: కోడి వ్యర్థాలను తరలిస్తున్న ఓ వాహనాన్ని సోమవారం అంబర్‌పేట శివారు కురెళ్ల గూడెం వద్ద భీమడోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజారోగ్యానికి, పర్యావరణానికి ముప్పు కలిగించే కోడి వ్యర్థాలను చేపల చెరువులకు ఓ వాహనంలో తరలిస్తుండగా పోలీసులు దాడి చేశారు. కోడి వ్యర్థాలను తరలిస్తున్న ఉంగుటూరు మండలం రామన్నగూడెంకు చెందిన వనమాల రామకృష్ణ, సైదు నాగబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వై.సుధాకర్ తెలిపారు. గ్రామశివారులో వ్యర్థాలను వీఆర్వో సమక్షంలో పూడ్చినట్లు ఆయన తెలిపారు.

నేడు మండల వైఎస్సార్ సీపీ శ్రేణుల సమావేశం

గణపవరం: గణపవరం మండల వైఎస్సార్ సీపీ కార్యకర్తల విస్తృత సమావేశం ఈనెల 30న మంగళవారం ఉదయం 8.30 గంటలకు గణపవరం మండలం అర్ధవరం గ్రామంలోని వెంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో నిర్వహించనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ దండు రాము తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొంటారని, రానున్న ఎన్నికలలో పార్టీ పరంగా అనుసరించాల్సిన విధానాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ఆయన దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. పార్టీ శ్రేణులంతా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

వెల్లివిరిసిన క్రీడా స్ఫూర్తి

- ముగిసిన ఆడుదాం ఆంధ్ర పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం


కబడ్డీలో ప్రథమ స్థానం సాధించిన పెదపాడు జట్టు


కబడ్డీలో ప్రథమ స్థానం సాధించిన కొవ్వలి సచివాలయం మహిళా జట్టు

దెందులూరు: ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీల ద్వారా క్రీడా స్ఫూర్తి వెల్లివిరిసిందని జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. సోమవారం గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో నియోజకవర్గ ఆడుదాం- ఆంధ్ర పోటీలు ముగింపు సభ, బహుమతుల పంపిణీ కార్యక్రమం దెందులూరు ఎంపీడీఓ పి.శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ 500 మంది క్రీడాకారులు దెందులూరు నియోజకవర్గం ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొని ఆటల స్ఫూర్తిని చాటుతున్నారన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా నియోజకవర్గంలో పీఈటీలు, గ్రామ కార్యదర్శులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నత్తానియేలు భోజనం, గ్రౌండ్, వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కబడ్డీలో పురుషులు విభాగంలో పెదపాడు ప్రథమ స్థానం, మహిళల విభాగంలో కొవ్వలి సచివాలయం కబడ్డీ జట్టు ప్రథమ స్థానం సాధించింది. దుగ్గిరాల సచివాలయం జట్టు ఖోఖోలో విజయం సాధించింది. క్రికెట్‌లో మహిళా విభాగంలో కొవ్వలి సచివాలయం విజయం సాధించింది. గాలాయగూడెం సచివాలయం మహిళల జట్టు వాలీబాల్‌లో విజయం సాధించింది. పురుషుల విభాగంలో ఖోఖోలో కవ్వగుంట, షటిల్ బ్యాడ్మింటన్ అప్పన్నవీడు, వాలీబాల్ లక్ష్మీపురం జట్టు విజయం సాధించాయి. క్రికెట్‌లో పెదవేగి జట్టు విజయం సాధించింది. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జట్లకు డీపీఓ శ్రీనివాస్ విశ్వనాథ్, ఎంపీడీఓ పీ.శ్రీలత, సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నత్తానియేలు, ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాజగోపాల్, మండల కోఆర్డినేటర్ జక్కుల సురేష్‌లు ప్రశంసాపత్రాలు, షీల్డ్స్ అందజేశారు.

నేడు ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమం

ఉంగుటూరు: ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నారాయణపురం డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుబాబు హాజరవుతారని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు.

ఉత్సాహంగా ఫిట్ ఇండియా ఆటల పోటీలు


విజేతలకు బహుమతులు అందిస్తున్న వినయ్ ప్రసాద్, సర్పంచ్ విష్ణుతులసి

పెదపాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని ఏలూరు నగర కార్పొరేటర్ రియాజ్ ఆలీఖాన్ చెప్పారు. పెదపాడు మండలంలోని కలపర్రులో ఫిట్ ఇండియా పోటీలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు కబడ్డీ, యోగా, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిరాజ్ వెబ్ సొల్యూషన్స్ అధినేత రియాజ్ ఆలీఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రియాజ్ ఆలీఖాన్ చేతుల మీదుగా ఆటలు ప్రారంభించారు. రియాజ్ ఆలీఖాన్ పాఠశాలకు డొనేషన్ అందించడంతో ఆయన్ను సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా శాయ్ అసిస్టెంట్ డైరక్టరు వినయ్ ప్రసాద్ చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, లాంగ్ జంప్ కోర్టులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భీమయ్య, కంభం నాగరాజు, నాయకులు వట్రపు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీస్తు శాంతి, కరుణ మార్గాన్ని అందరూ అనుసరించాలి


మహాసభలకు హాజరైన విశ్వాసులు



బైబిల్ మిషన్ చైర్మన్ సజీవరావును కలిసి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: శాంతి, కరుణ ప్రపంచానికి ఏసుక్రీస్తు బోధనల ద్వారానే విస్తృతమయ్యాయని బైబిల్ మిషన్ చైర్మన్ రెవ.డాక్టర్ పి సజీవరావు అన్నారు. సోమవారం ఉంగుటూరు మండలం నాచుగుంటలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న బైబిల్ మహాసభలు ముగిశాయి. ఈ సందర్భంగా సజీవరావు మాట్లాడుతూ సహనం, కరుణ, ప్రేమ, విలువలను ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా చాటారని అన్నారు. ఆయన బోధనలు ఆచరణీయమమైనవని సజీవరావు స్పష్టం చేశారు. ఏసు బోధనలు మనస్సుకు ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ బైబిల్ మిషన్ విశ్వాసులకు పాస్టర్లకు శుభాభినందనలు తెలిపారు. బైబిల్ మిషన్ విశ్వాసులకు వాసుబాబు శుభాకాంక్షలు తెలిపారు. తన నియోజకవర్గంలో సభలు నిర్వహించడం అభినందించే విషయమన్నారు. బైబిల్ మిషన్ మహాసబల వైస్ ప్రెసిడెంటు రె.వ.డాక్టర్ దైవారావు, కార్యదర్శి డా. ఐడీ ఇమ్మానియేలు, జాయింట్ సెక్రటరీ ఇమ్మానియేలు రాజు పర్యవేక్షణలో సభలు కొనసాగాయి. లక్షలాది మంది రాష్ట్ర వ్యాప్తంగా విశ్వాసులు మూడురోజుల సభలకు హాజరయ్యారు. ఆధ్యాత్మిక సంగీత విభావరి అందరినీ అలరించింది.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెదపాడు: అనుమానాస్పద రీతిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పెదపాడు మండలంలోని అప్పనవీడులో చోటు చేసుకుంది. పెదపాడు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అప్పనవీడులోని వేగిరెడ్డి థియేటర్ సమీపంలో గుడ్‌మాన్ పేట గుడివాడకు చెందిన కొర్ల జయకుమార్ (30) ఈనెల 28న ఉదయం 8 గంటలకు స్పృహ కోల్పోయి ఉండటంతో స్థానికులు గుర్తించి సమాచారం బంధువులకు అందించారు. వెంటనే జయకుమార్‌ను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చికిత్సకోసం తరలించారు. చికిత్స పొందుతూ 11.30 గంటల సమయంలో బాధితుడు మృతి చెందాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొట్లాట ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

పెదపాడు: మద్యం సేవించిన నలుగురు వ్యక్తులు గొడవ పడిన ఘటనలో ఓ వ్యక్తి గాయాలపాలయ్యాడు. దాడి చేసినవారిపై సోమవారం పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని వసంతవాడలో 28వ తేదీన తెప్పల శ్రీనివాస్, పేడా శ్రీనివాస్, సిరివరపు ఓంకార్ గొడవకు దిగి మద్యం బాటితో కొట్టినట్లు బాధితుడు గొల్లపల్లి శ్యామ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. శ్యామ్ గాయపడటంతో దీనికి కారణమైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శుభశేఖర్ తెలిపారు.

అటవీశాఖ కార్యాలయాన్ని పరిశీలించిన సీసీఎఫ్

పోలవరం రూరల్: పోలవరం అటవీశాఖ కార్యాలయాన్ని సీసీఎఫ్ వై.శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందితో అటవీ శాఖ పరిధిలో ఉన్న సమస్యలపై చర్చించారు. తొలుత ఆయన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంత పనులను పరిశీలించారు. స్క్వాడ్ డీఎఫ్ఓ త్రిమూర్తుల రెడ్డి, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా రాట్నాలమ్మకు కుంకుమార్చన



రాట్నాలమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, రంగ దంపతులు, భక్తులు

భీమడోలు: హిందు ధర్మ ప్రచారంలో భాగంగా దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం భీమడోలులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల కొంగు బంగారంగా కొలువబడుతున్న రాట్నాలమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. ఊరేగింపుగా రాట్నాలమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తీసుకువచ్చారు. భీమడోలులోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి మేళతాళాలతో అమ్మవారు రావడంతో భక్తులు, అర్చకులు పూజలు చేశారు. 150 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో సహస్ర నామ కుంకుమార్చన పూజ చేసారు. ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు సుతాపల్లి ప్రసాద్ అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించారు. ఆలయంలో అమ్మవారికి జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. తొలుత ఆలయంలో చిన్నారుల కోలాట నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. భక్తులకు అమ్మవారి వెండి రూపు, చిత్రపటం, పూజాద్రవ్యాలు అందించారు. భీమడోలు, రాట్నాలమ్మ ఆలయ ఈవోలు ఎం.రాధ, ఎస్.సతీష్‌కుమార్, డాక్టర్ అప్పక కిషోర్,పెద్దలు మద్దాల అప్పారావు, సాయి, తుమ్మల ఉమామహేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

కర్ర సాము, విలు విద్యతో విన్యాసాలు


కర్రసాము చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


విల్లు ఎక్కు పెట్టిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచేందుకు సహారా గ్రౌండ్స్‌లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి మూడు నిమిషాలు పాటు నిరంతరాయంగా కర్రసాము చేసి అందరినీ అబ్బురపరిచారు. సోమవారం గురి తప్పదంటూ విల్లు ఎక్కుపెట్టి బాణాన్ని సంధించారు. ఎమ్మెల్యే కర్రసాము చేయడం, విల్లు ఎక్కుపెట్టి ఉత్తేజపరచడంతో వైఎస్సార్‌సీపీ అన్ని విభాగాల శ్రేణులు ఈలలు వేస్తూ, నృత్యాలు చేసి హర్షం వ్యక్తం చేశారు.